క్లుప్తంగా

నేడు బీసీల ఆత్మగౌరవ సభ

తలకొండపల్లి: హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించనున్న బీసీల ఆత్మగౌరవ సభకు బీజేపీ నాయకులు భారీగా తరలిరావాలని బీజేవైఎం కల్వకుర్తి తాలూకా కన్వీనర్, ఉప సర్పంచ్ అనిల్ కోరారు. సోమవారం తలకొండపల్లిలో ఆయన మాట్లాడారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో బీసీల ఆత్మ గౌరవ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర మంత్రులు, బీజేపీ అగ్రనాయకులు హాజరవుతారని తెలిపారు. విజయవంతం చేయాలని కోరారు.

పశువుల పట్టివేత

యాచారం: డీసీఎంలో కబేళాకు అక్రమంగా తరలిస్తున్న పశువులను సోమవారం యాచారం పోలీసులు పట్టుకున్నారు. వివరాలు.. నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రానికి చెందిన రమేష్ డీసీఎంలో 13 పశువులను నగరంలోని కబేళాకు తరలిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు యాచారంలో వాహనాల తనిఖీలు చేపట్టగా డీసీఎంలో పశువులున్నట్లు గుర్తించి వాహనాన్ని స్వాధీనం చేసుకుని.. డ్రైవర్‌ను అరెస్టు చేశారు. పశువులను గోశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సైదయ్య తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

కడ్తాల్: మండల పరిధిలోని మైసిగండి గిరిజన ఆశ్రమ పాఠశాలలో సోషల్ స్టడీస్ సబ్జెక్టుకు సంబంధించి వలంటరీ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల హెచ్‌ఎం బాల్‌రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుకు స్త్రీ, పురుషులు అర్హులేనని.. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు డిగ్రీతో పాటు, బీఈడీ కలిగి ఉండాలని.. పీజీ ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత కల్పించబడుతుందని తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో చదివినవారు సోషల్ స్టడీస్ పోస్టుకు అర్హులని తెలిపారు. ఎంపికైన అభ్యర్థికి నెలకు రూ.12వేల గౌరవ వేతనం డీటీడీఓ ద్వారా చెక్కు రూపంలో చెల్లించబడుతుందని పేర్కొన్నారు. డీటీడీఓ జిల్లా అధికారి మౌఖిక ఆదేశాల మేరకు ప్రకటన ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు ఎక్కువ మొత్తంలో దరఖాస్తు చేసుకుంటే వారి విద్యార్హతలను బట్టి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

నారాయణరెడ్డి నామినేషన్

ఆమనగల్లు: కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సోమవారం కసిరెడ్డి నారాయణరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. కల్వకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి శ్రీనుకు ఆయన నామినేషన్ పత్రాలను అందించారు. అంతకుముందు కడ్తాల మండలం మైసిగండిలోని మైసమ్మ ఆలయంలో కసిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ ఆలయంలో పూజలు, కల్వకుర్తి సమీపంలోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ చంద్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి,ఆమనగల్లు ఎంపీపీ అనిత, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్‌తో కలిసి కసిరెడ్డి నారాయణరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు సోమవారం కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి మొత్తం మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థిగా కసిరెడ్డి, ఇండిపెండెంట్లుగా మాడ్గుల మండలం చంద్రాయణపల్లికి చెందిన హన్మదాస్, అచ్చంపేట మండలం లింగోటకి చెందిన ఆంజనేయులు నామినేషన్లు దాఖలు చేశారు.

కసిరెడ్డికి పూర్తి సహకారం

వైఎస్సార్‌టీపీ నేత అర్జున్‌రెడ్డి



కసిరెడ్డితో అర్జున్‌రెడ్డి, నాయకులు

ఆమనగల్లు: కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి విజయమే లక్ష్యంగా పనిచేస్తామని వైఎస్సార్‌టీపీ కల్వకుర్తి ఇన్‌చార్జి చీమర్ల అర్జున్‌రెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలం ఖానాపూర్‌లోని కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో సోమవారం అర్జున్‌రెడ్డి అనుచరులు నాగేశ్, రాములు, పవన్, ఫిరోజ్, రాకేశ్ రెడ్డి, ప్రసాద్, మల్లేశ్, రాజు, రఘునాద్‌రెడ్డి, రిషి, మహేశ్ తదితరులు కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కసిరెడ్డి మాట్లాడుతూ.. కల్వకుర్తిలో కాంగ్రెస్ విజయానికి అందరూ కలిసిరావాలని కోరారు.

జయశ్రీకి డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న జయశ్రీ

ఆమన గల్లు: హైదరాబాద్‌లోని రాజా బహదూర్ వెంకట్రాంరెడ్డి మహిళా కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ జయశ్రీకి డాక్టరేట్ లభించింది. మీర్‌పేటలో నివాసం ఉండే జయశ్రీ.. డీఎస్ రాఘవేంద్ర శర్మ పర్యవేక్షణలో విద్యుత్ వినియోగం ఆదాపై ఉస్మానియా యూనివర్సిటీలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. ఉస్మానియా యూనివర్సిటీలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జయశ్రీకి డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జయశ్రీని పలువురు అభినందించారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి



తలకొండపల్లి: కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు



ఆమనగల్లు: ప్రచారం నిర్వహిస్తున్న కసిరెడ్డి సతీమణి మాధవిరెడ్డి

- కల్వకుర్తిలో హస్తం పార్టీదే విజయం
- ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు/తలకొండపల్లి/మాడ్గుల/కడ్తాల్: కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి, చుక్కాపూర్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు సోమవారం కసిరెడ్డి సమక్షంలో ఖానాపూర్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కసిరెడ్డి మాట్లాడుతూ.. గత తొమ్మిదిన్నరేళ్లల్లో బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రంలో హెచ్చుమీరిన అవినీతి పేరుకుపోయిందన్నారు. సీఎం కేసీఆర్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన.. ఈసారి కేసీఆర్‌కు భంగపాటు తప్పదన్నారు. కార్యక్రమంలో నాయకులు.. బాలు జంగయ్య, మల్లయ్య, శ్రీను, కిష్టయ్య, రాములు, బల్‌రాం, వజ్రం, నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత ప్రయాణం..

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని కసిరెడ్డి మాధవిరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లిలో కసిరెడ్డికి మద్దతుగా ఆమె సోమవారం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని.. చేయి గుర్తుకు ఓటువేసి ఆశీర్వదించాలన్నారు. నారాయణరెడ్డి గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, ఎంపీటీసీ అంబాజీ, సర్పంచ్‌లు వెంకట్రాంరెడ్డి, రమేష్‌యాదవ్, మాజీ సర్పంచ్ జైపాల్‌రెడ్డి, నాయకులు విజయేందర్‌రెడ్డి, అనిల్, రమేష్, శాంతయ్య, శేఖర్‌రెడ్డి, శంకర్, సురేందర్‌రెడ్డి, కృష్ణయ్య పాల్గొన్నారు.

బూత్ కమిటీలు చురుకుగా పనిచేయాలి..

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను గడప గడపకు తీసుకువెళ్లాలని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి, కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి బూత్ లెవెల్ కమిటీలకు సూచించారు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలోని ఎస్‌ఎల్‌ఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బూత్ లెవల్ ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ప్రతి బూత్ కమిటీలోని కమిటీ కోఆర్డినేటర్, కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని.. ఇంటింటికి వెళ్లి, ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించాలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ నియోజకవర్గ పరిశీలకులు మునీర్, కవిత, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహ, విజయ్‌కుమార్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీచ్యానాయక్, ప్రభాకర్‌రెడ్డి, జగన్, ఎంపీటీసీ రాములుగౌడ్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, బూత్‌లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

పోలెపల్లిలో మాధవిరెడ్డి ప్రచారం

కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి మాధవిరెడ్డి కోరారు. ఆమనగల్లు మండలం పోలెపల్లిలో సోమవారం మాధవిరెడ్డి.. కసిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, కాంగ్రెస్ నాయకులు కృష్ణనాయక్, శివలింగం, మాజీ ఎంపీటీసీ శ్రీను, సర్పంచ్ బల్‌రాం, ఉపసర్పంచ్ అంజన్‌రెడ్డి, నాయకులు.. బుచ్చిరెడ్డి, భగవాన్‌రెడ్డి, నర్సింహ, శంతన్, శేఖర్‌గౌడ్, కృష్ణారెడ్డి, శ్రీను, రాకేశ్, హేమంత్, జంగయ్య, వార్డుసభ్యులు ప్రేమలత, రాములయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లికి చెందిన గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు విక్రం, ఉపాధ్యక్షుడు వెంకటరమణ కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నెబోయినపల్లిలో ఇంటింటి ప్రచారం

కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఎంపీపీ పద్మారెడ్డి అన్నారు. కల్వకుర్తి తాలుకా అభివృద్ధి సాధన కమిటీ చైర్మన్ వేంకటేశ్వర్లు గౌడ్‌తో కలిసి సోమవారం మాడ్గులలోని అన్నెబోయినపల్లిలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.కార్యకర్తలు ఆ దిశగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములుగౌడ్, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, యాదగిరి, వార్డుసభ్యులు శ్రీను, గిరి, అంజయ్య, వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ రాములు, సింగిల్ విండో డైరెక్టర్ జగన్‌గౌడ్, జంగయ్యగౌడ్, యువజన కాంగ్రెస్ మాడ్గుల ఉపాధ్యక్షుడు సత్యంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మాసిటీని రద్దు చేయిస్తా

- బీజేపీ ఇబ్రహీంపట్నం అభ్యర్థి దయానంద్‌గౌడ్



యాచారం: మాట్లాడుతున్న దయానంద్‌గౌడ్

యాచారం: ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ సేవకుడిగా పనిచేయడంతో పాటు మండల ప్రజలకు శాపంగా మారిన ఫార్మాసిటీ, మైనింగ్ జోన్‌ను రద్దు చేయిస్తానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్‌గౌడ్ పేర్కొన్నారు. యాచారం మండల కేంద్రంలో సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ అధ్యక్షతన పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దయానంద్ గౌడ్ మాట్లాడుతూ... యాచారం మండలంలో పార్టీకి మంచి ఆదరణ ఉందని అన్నారు. ఈనెల 30 పోలింగ్ ముగిసేవరకు ప్రతి గ్రామంలోని ఓటర్లను కలిసి కమలం పువ్వు గుర్తుపై ఓటేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఈజీఎస్ నిధుల ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. యాచారం మండలంలోని ప్రధాన సమస్యలైన ఫార్మాసిటీ, మైనింగ్‌జోన్ రద్దు కోసం కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లను ప్రజలు నమ్మడం లేదని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. అసెబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి సందీప్ సాహెబ్, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు భాషా, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఆరుట్లలో ఇంటింటి ప్రచారం....

మంచాల: కమలం పువ్వు గుర్తుపై ఓటువేసి బీజేపీని గెలిపించాలని ఆ పార్టీ మండల ఇన్‌చార్జి జంగయ్య గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మంచాల మండల పరిధిలోని ఆరుట్లలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్రం మరియు రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే మరింత వేగవంతంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. దేశాభివృద్ధే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ పనిచేస్తున్నారన్నారు. తెలంగాణ అభివృద్ధి కూడా బీజేపీతోనే సాధ్యమన్నారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నూకం రాజు, బూత్ అధ్యక్షుడు పాండు, వార్డు సభ్యుడు మోహన్‌రెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, చంద్రమౌళి, వెంకటాచారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవాన్ని వాయిదా వేయండి

- ఆర్డీఓకు సహకారం సంఘం డైరెక్టర్ల వినతి



ఆర్డీఓకు ఫిర్యాదు చేస్తున్న జైపాల్‌రెడ్డి తదితరులు

అబ్దుల్లాపూర్‌మెట్: ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున బాటసింగారం రైతు సేవా సహకార సంఘం బ్రాంచి కార్యాలయ ప్రారంభోత్సవాన్ని వాయిదా వేయాలని సంఘం డైరెక్టర్లు జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి సోమవారం రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ అనంత రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కోడ్ అమల్లో ఉన్నప్పటికీ ఈనెల 9వ తేదీన కార్యాలయాన్ని ప్రారంభించేందుకు సంఘం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని.. కోడ్ ముగిసే వరకూ ఈ కార్యక్రమాన్ని వాయిదా వేయాల్సిందిగా వారు కోరారు. బ్రాంచి కార్యాలయ నిర్మాణ పనులు కూడా ఇంకా పూర్తికాలేదని.. అయినప్పటికీ హడావిడిగా కార్యాలయాన్ని ప్రారంభించేందుకు సంఘం తరఫున ఆహ్వాన పత్రికలు పంపిణీ చేయించారని పేర్కొన్నారు. తక్షణమే ప్రారంభోత్సవాన్ని నిలిపివేయాలంటూ అధికారులకు ఆదేశాలు జారీచేయాలని కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఆచారిని అసెంబ్లీకి పంపుదాం

- బీజేపీ నేతల ఇంటింటి ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

కడ్తాల్: కల్వకుర్తి బీజేపీ అభ్యర్థి ఆచారిని గెలిపించాలని గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శంకర్‌నాయక్ కోరారు. మండల పరిధిలోని పలు గ్రామాలు, తండాల్లో బీజేపీ శ్రేణులతో కలిసి సోమవారం ఆయన ప్రచారం నిర్వహించారు. శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు తథ్యమని అలాగే కల్వకుర్తిలో బీజేపీ అభ్యర్థి ఆచారిని ఆశీర్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిలాల్ నాయక్, లక్ష్మన్ నాయక్, రాందాస్ నాయక్, శ్రీకాంత్‌నాయక్, రాజునాయక్, మునేశ్, నవీన్, దశరథ్, రమేశ్, ఛత్రు, రాకేశ్, వినోద్, జగన్, బాలు తదితరులు ఉన్నారు.

యూత్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సతీష్



నియామకపత్రం అందుకుంటున్న సతీష్

మంచాల: ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మంచాల మండలం జాపాలకి చెందిన సతీష్‌ను నియమించారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా సతీష్ నియామకపత్రం అందుకున్నారు. మల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో యువత కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శివుడు, జిల్లా అధ్యక్షుడు రవికాంత్, మండల అధ్యక్షుడు రాంరెడ్డి, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, సంజీవ, మండల సమన్వయ కమిటీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు సముచిత స్థానం

- కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి



మల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నేతలు

తుర్కయంజాల్: పురపాలక సంఘం రాగన్నగూడలోని ఎస్‌ఎస్‌ఆర్ నగర్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు నర్సింహ, బీఆర్‌ఎస్ నాయకులు గిరి తదితరులు ఉన్నారు. నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. భీంరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయండి

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



హయత్‌నగర్: కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

హయత్‌నగర్: పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీకి చెందిన జిల్లా బీజేపీ కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో పలువురు బీజేపీ నాయకులు సోమవారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్లు భాస్కర్‌గౌడ్, జంగయ్య, శ్రీనివాస్‌గౌడ్, నవీన్‌గౌడ్ పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, సంధ్యారాణి దేవి, బాలమణి, రాజు, అజయ్, వంశీ తదితరులు ఉన్నారు.

ఆదిబట్ల మున్సిపాలిటీలో..

ఇబ్రహీంపట్నం రూరల్: బీఆర్‌ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ఆదిబట్ల మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కొప్పు జంగయ్య కోరారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని మంగళ్‌పల్లికి చెందిన పలువురు మైనార్టీ నాయకులు కొప్పు జంగయ్య ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు . పార్టీలో చేరినవారిలో ఎండీ ఆఫీస్, ముస్తఫాఖాన్, సమద్, నవాజ్, అజీమ్, రహిమా బేగం, ఆసియా, రయీసా, గౌసియా, జీనబ్, కౌసర్‌బేగం, పాతిమాబేగం తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కృష్ణరాజు, మౌనిక, నాయకులు నర్సింహగౌడ్, రాజ్‌కుమార్, రాంరెడ్డి, వెంకటేష్, దర్శణ్ పాల్గొన్నారు .

తుర్కయంజాల్‌లో..

తుర్కయంజాల్: ఇబ్రహీంపట్నం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ఆ పార్టీ నాయకులు సోమవారం ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ చెవుల దశరథ, మున్సిపల్ యువజన విభాగం అధ్యక్షుడు కార్తీక్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందించిన పథకాలను నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు యాదిరెడ్డి, విజయానందరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రసేనారెడ్డికి సత్కారం



ఇంద్రసేనారెడ్డిని సన్మానిస్తున్న రాంపాల్

ఆమనగల్లు: త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్ ఘనంగా సత్కరించారు. కల్వకుర్తి పట్టణంలో సోమవారం జరిగిన కార్యక్రమానికి వచ్చిన గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని రాంపాల్‌నాయక్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ నాయకులు రాంరెడ్డి, వెంకట్ రెడ్డి, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

20 ఏళ్లుగా పార్టీకి సేవ చేసినా..

- టికెట్ ఇవ్వకుండా మోసం చేశారు
- కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా దండెం నామినేషన్



ఇబ్రహీంపట్నం: కాంగ్రెస్ పార్టీకి 20 సంవత్సరాలుగా సేవ చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషిచేసానని ఆ పార్టీ నుంచి టికెట్ ఆశించి భంగపడ్డ దండెం రాంరెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం అసెంబ్లీ స్థానానికి సోమవారం కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన దండెం రాంరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. నా సొంత డబ్బులు ఖర్చుపెట్టి పార్టీ కార్యక్రమాలు, సమావేశాలు, ఉప ఎన్నికల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టానన్నారు. అధికారంలో లేకున్నా కార్యకర్తలకు అండగా నిలబడ్డానన్నారు. సర్వేల ఆధారంగా టికెట్ ఇస్తామని చెప్పి చివరి నిమిషంలో వరకు అధిష్టానం జాబితాలో తనపేరు ఉన్నప్పటికీ డబ్బుల ప్రభావంతో ఈ స్థానాన్ని వేరే వ్యక్తికి కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఐదారు రోజులుగా పలు గ్రామాల్లో పర్యటించి కార్యకర్తలను, ఓటర్లను కలిసానని.. వారి అభిప్రాయం మేరకే కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా ఇబ్రహీంపట్నం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నట్లు దండెం రాంరెడ్డి వెల్లడించారు.

ఎస్సీ వర్గీకరణే.. నా అంతిమ లక్ష్యం

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ



సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

ఇబ్రహీంపట్నం రూరల్: ఎస్సీ వర్గీకరణే తన అంతిమ లక్ష్యమని.. ఇందులో మాదిగ, మాదిగ ఉపకులాలు కలిసిరావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఈనెల 11న నగరంలో జరగబోయే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం ఇబ్రహీంపట్నం మండలంలోని ఎల్మినేడులో సన్నాహక సభ నిర్వహించారు. ఈ సభకు మందకృష్ణ హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే ప్రతి మాదిగ కుటుంబానికి లబ్ధి జరుగుతుందన్నారు. చదువుల్లో, ఉద్యోగాల్లో సంపూర్ణ అవకాశాలు వస్తాయని తెలిపారు. ఎవరిని గెలిపించినా మాదిగలకు వచ్చే లాభం ఏమీ లేదన్నారు. బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే దొరదల పాలనవుతుంది.. కాంగ్రెస్‌ను గెలిపిస్తే రెడ్డివాళ్ల పాలనవుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ వెంట ఉంటే మాదిగ బిడ్డలు బాగుపడతారన్నారు. 29 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో నావంతు కృషి చేశానని తెలిపారు. 20 ఏళ్ల ఉద్యమ ప్రస్థావాన్ని వదిలితే నాకు ఏ పార్టీలోనైనా టికెట్ వస్తుందని.. మనసు మార్చుకుంటే ఏ పార్టీ అయినా అక్కున చేర్చుకునే అవకాశం లేకపోలేదన్నారు. అది నా లక్ష్యం కాదు.. వర్గీకరణే నా లక్ష్యమని తెలిపారు. దివంగత నేత వై.రాజశేఖర్‌రెడ్డి పిలిచి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి చేస్తానంటే తాను వెళ్లలేదని తెలిపారు.ఎల్మినేడు సర్పంచ్ అశోక్‌గౌడ్, ఉప సర్పంచ్ మార్తా , ప్రజా గాయకుడు రాంనర్సయ్య, నాయకులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న శ్రీనివాస్ మిత్రులు

కడ్తాల్: పదోతరగతి వరకు తమతో పాటే కలిసి చదివిన స్నేహితుడు ఇటీవల గుండెపోటుతో తనువుచాలించడంతో అతడి కుటుంబానికి వారంతా అండగా నిలిచారు. మండల కేంద్రానికి చెందిన గాజుల శ్రీనివాస్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991–92 సంవత్సరంలో పదోతరగతి చదివాడు. ఇదిలా ఉండగా శ్రీనివాస్ పదిరోజుల క్రితం గుండెపోటుకు గురై మరణించాడు. విషయం తెలుసుకున్న అతడి ఎస్‌ఎస్‌సీ బ్యాచ్‌మెట్స్ సోమవారం అతడి కుటుంబాన్ని పరామర్శించారు. మిత్రుడు శ్రీనివాస్ భార్య ప్రభావతి, కుమారుడు ప్రశాంత్, కూతుళ్లు సిరి, లక్ష్మీప్రసన్నకు ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారంతా కలసి రూ.1.02 లక్షలను.. మిత్రుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్, జహంగీర్‌అలీ, శ్రీనివాస్‌గుప్తా, శ్రీనివాస్, చంద్రశేఖర్, రమేశ్‌గౌడ్, రాఘవేందర్, శేఖర్, అశోక్ తదితరులు ఉన్నారు.

నియామకం



జయేందర్ రెడ్డి

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి రాగన్నగూడ 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎల్మటి జయేందర్‌రెడ్డిని నియమిస్తూ.. ఆ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. జయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.